ఉద్యోగార్థులకు శుభవార్త!! 3లో

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 262 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 10 రూ - 03/- గురువారం 18 సెప్టెంబర్ 2025

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం**

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. మిగతాది 2లో...




# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**

**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోదీ**



**భోపాల్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. మిగతాది 2లో...

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు.

మిగతా 2లో...

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

**'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం**

2లో.





# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం**

**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

**హైదరాబాద్, 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం.

మిగతాది 2లో...

## 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల

# పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**

**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**



**లండన్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. మిగతా2లో...



## తెలంగాణ చరిత్రను బిజెపి

# వక్రీకరిస్తోంది: కవిత

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు. కవిత మీడియాతో మాట్లాడారు. 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శిం చారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాలో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు.

# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.





మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-oది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..



(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలు పెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

## 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

## పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

## అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

## ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

## గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పడే ఎందుకు

## పేదలకు వైద్యం ఆపడం సరికాదు

## ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.10 0 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం: రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు.విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

## ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం







**ములుగు సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించే స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రజల సంక్షేమం, రైతుల బాగోగులు, విద్యార్థుల భవిష్యత్తు, సమాజ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ దేశ ఐక్యత, సార్వభౌమత్వం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాలని, జాతీయ సమైక్యత దినోత్సవం ఐక్యతా స్ఫూర్తిని బలపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవిందు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాలెపు శ్రీనివాస్, కొమ్మనబోయిన వేణు, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మాజీ జెడ్పిటిసిలు సకినాల భవాని, తుమ్మల హరిబాబు, మాజీ ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి, సుధీర్, సూడి శ్రీనివాస్ రెడ్డి, మాసరగాని వినయ్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, కాకులమర్రి ప్రదీప్ రావు, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, డైరెక్టర్లు గడ్డం భద్రయ్య, బుల్లెట్ ఓదెలు, మధుసూదన్ రెడ్డి, కుమ్మరి చంద్రబాబు, కాకులమర్రి శ్రీనుబాబు, కన్నబోయిన రాజు యాదవ్, పుర్రి స్వరూపతో పాటు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలో

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం











**ములుగు సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన పురోగతిని వివరించారు. అనంతరం అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు భూమి కీలకం

- చరిత్రకు వక్ర భాష్యం చెప్పడం బిజెపి దిగజారుడుతనం
- ప్రజా పోరాటాలతోనే చారిత్రాత్మక మార్పులు
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి
- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన-సభ






**నర్సంపేట సెప్టెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజంలో మానవ అభివృద్ధికి భూమి కీలకమని అట్టి భూమిని ప్రజలందరికీ చెందకుండా కొద్ది మందే అనుభవిస్తూ మెజారిటీ ప్రజలను అణచివేస్తున్నారని ప్రజా పోరాటాలతోనే భూమి అందరికీ దక్కుతుందని చరిత్ర నిరూపించిన సత్యమని ఆ స్ఫూర్తితోనే ప్రజల్లో పోరాట చైతన్యాన్ని కల్పించి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా మీదుగా చార్ బౌలీలోని నోబుల్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి భుక్తి విముక్తి కల్పించిందని ఎర్రజెండా నాయకత్వాన అనేకమంది త్యాగధనులు ముందు పీఠాలు అనేసి ప్రజలకు ధైర్యాన్ని నింపి గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి దోపిడి దారులైన నైజాం రజాకార్లు, వారికి అండగా నిలిచిన ధరలు భూస్వాములు ధరలు భూస్వాములు జాగీర్దార్లు జమీందారులను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తరిమి కొట్టిన చరిత్ర తెలంగాణ గడ్డకు ఉందన్నారు. అలాంటి మహత్తర పోరాటాన్ని మతం రంగు పులిమి బిజెపి చరిత్రకు వక్ర భాష్యం చెపుతున్నదని ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. నేటికీ ప్రజలకు భూమి దక్కని స్థితి నెలకొన్నదని అనేక పోరాటాలతో స్వరాష్ట్రం సాధించుకున్న ఫలితం శూన్యమన్నారు. మానవ మనుగడకు భూమి కీలకమని అందుకోసం శ్రమజీవులు భూమి కావాలని ఎంతకైనా తెగించి ఎర్ర జెండా పట్టుకొని పోరాడేందుకు వస్తున్నారని అలాంటి వారికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకామని ఆ దిశలో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యమై బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ మతోన్మాద పాలకులకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి ప్రజలకు అండగా భరోసా కల్పించే ఉద్యమాలను చేపట్టాలని అందుకు ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి భారాలు మోపుతూ గత పాలకుల వలె పనిచేస్తున్నాయని ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్ గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి తుకారాం నాయక్ మంద రవి మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ యు పి ఎన్ ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు కర్ర రాజిరెడ్డి కనకం సంధ్య మాస్ సావిత్రి నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి యూపీఎన్ఎమ్ ఉమ్మడి అధ్యక్ష కార్యదర్శులు కొత్తకొండ రాజమౌళి చిర్రా రాజేష్ ఖన్నా జిల్లా నాయకులు కేశెట్టి సదానందం గణిపాక ఓదేలు తాటికాయల రత్నం మహబూబ్ పాషా పరిమళ గోవర్ధన్ రాజు ఐతమ్ నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ నరసయ్య ప్రభాకర్ రవి సురేందర్ రమేష్ తదితరులతో పాటు వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త పంచాయతీ ఏర్పాటు: జీతం లేక కార్మికుడి కన్నీళ్లు...



**సైదాపూర్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** సైదాపూర్ మండలం, రామచంద్రపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు బండారి రాజు, గత ఆరు నెలలుగా జీతం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. రామచంద్రపూర్ నుండి కురుమ పల్లె కొత్త పంచాయతీగా విడిపోయిన తర్వాత, రాజును కురుమ పల్లెకు కేటాయించారు. అయితే, ఈ విభజన కారణంగా అతడి జీతం నిలిచిపోయింది. "మిగతా కార్మికులందరికీ జీతాలు ఇస్తున్నారు, కానీ నాకెందుకు ఇవ్వడం లేదు?" అని రాజు అధికారులను ప్రశ్నించాడు. జీతం లేకపోవడం వల్ల కుటుంబ పోషణ, తల్లిదండ్రుల పోషణ, ఇంటి ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సమస్యపై వెంటనే స్పందించి, రాజుకు రావలసిన జీతాన్ని ఇప్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. స్వచ్ఛ భారత్ అంటూ ప్రకటనలు ఇచ్చే ప్రభుత్వాలు, కార్మికుల జీతాలను నిలిపివేయడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి వెళ్లే దారిలో రోడ్డు వేయండి

- వినతిపత్రం ఇచ్చిన ముదిరాజులు



**పరకాల, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**

పరకాల లో ముదిరాజ్ కుల దేవత పెద్దమ్మ తల్లి గుడికి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి ముదిరాజ్ కులస్తులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టేలా చూస్తానని ముదిరాజ్ కులస్తులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోయిని రాజేష్ మరియు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డికి 'సిజోఫ్రెనియా' వ్యాధి, చికిత్స ఖర్చు నేను భరిస్తా...



- కాంగ్రెస్ నాయకుడు వొడితల ప్రణవ్.



**హుజురాబాద్,సెప్టెంబర్17(పీసీబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ వొడితల ప్రణవ్, బి.ఆర్.ఎస్. నాయకుడు కౌశిక్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. కౌశిక్ రెడ్డికి 'సిజోఫ్రెనియా' అనే మానసిక వ్యాధి ఉందని, అందుకే అతను నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడని ప్రణవ్ ఆరోపించారు. హుజూరాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రణవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కౌశిక్ రెడ్డికి మానసిక పరిస్థితి బాగోలేదు. అతను సిజోఫ్రెనియా అనే మెంటల్ డిసాస్టర్‌తో బాధపడుతున్నాడు. అతని వైద్య ఖర్చులన్నీ నేనే భరిస్తాను" అని ప్రణవ్ అన్నారు. **ప్రణవ్ చేసిన ఆరోపణలు మరియు డిమాండ్లు:** ఆధారాలు చూపించాలి: రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని ముఖ్యమంత్రి చెప్పినా, కౌశిక్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ప్రణవ్ అన్నారు. దమ్ముంటే వాటికి సంబంధించిన ఆధారాలు చూపించాలని ఆయన సవాల్ విసిరారు. **ముగ్గురు ఎంపీల పేర్లు చెప్పాలి:** ముఖ్యమంత్రిని కలిసిన ముగ్గురు ఎంపీలు ఎవరో నిజాయితీగా ఉంటే కౌశిక్ రెడ్డి స్పష్టంగా చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. **ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎందుకు దూరంగా ఉన్నారు?:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓటు వేయలేదో చెప్పాలని ప్రణవ్ ప్రశ్నించారు. ఒక తెలుగువాడిగా వెంకయ్య నాయుడుకి మద్దతు ఇవ్వకుండా రాజకీయం చేయడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా కౌశిక్ రెడ్డి వైఫల్యం: ఎమ్మెల్సీగా ఉన్న రెండేళ్లలో కౌశిక్ రెడ్డి ఒక్క కమిటీ కూడా వేయలేదని, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారని ప్రణవ్ ఆరోపించారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వ్యవసాయ, దేవాలయ, పార్టీ కమిటీలు నియమించామని, అదే తమకు, కౌశిక్ రెడ్డికి ఉన్న తేడా అని ప్రణవ్ పేర్కొన్నారు. **బీఆర్ఎస్‌ను 'బోగస్ రాష్ట్ర సమితి'గా మార్చాలి:** తెలంగాణను దోచుకుని, దేశాన్ని దోచుకోవడానికి ప్రయత్నించిన బీఆర్ఎస్‌ను రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారని, పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికే పంపించారని ప్రణవ్ అన్నారు. ఇకపై ఆ పార్టీని 'బోగస్ రాష్ట్ర సమితి' గా పిలవాలని ఎద్దేవా చేశారు. చివరగా, కౌశిక్ రెడ్డి 'వన్ టైం ఎమ్మెల్యే' అని, హుజూరాబాద్ భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదేనని ప్రణవ్ స్పష్టం చేశారు. ఆరోపణల కంటే అభివృద్ధిలో పోటీ పడదామని ఆయన సవాల్ చేశారు. ఈ మీడియా సమావేశంలో ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఉద్యోగార్థులకు శుభవార్త!!

**హైదరాబాద్,సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీజీ ఆర్టీసీలో 1,743 పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులున్నాయి. ఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ 8 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన పూర్తి వివరాలకు పోలీస్ నియామక మండలి అధికారిక వెబ్ సైట్ tgprb.inని సంప్రదించగలరు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

**రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్**

**అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాల అమలు**

**పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి**

**ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి**

**ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**

**పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు**

**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**





**పెద్దపల్లి , సెప్టెంబర్ -17 (పిసి డబ్ల్యూన్యూస్):**పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రెయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని , 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రజాభవన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు...

**- జాతీయ జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే కవ్వంపల్లి...**

**తిమ్మాపూర్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):**నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణ లో ఇంతకాలానికి ఇప్పుడు అసలు సిసలైన ప్రజాస్వామ్య పాలన కొనసాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలకు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు బండి మల్లేశం, అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్, వేల్పుల మధు, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బి.రాజమల్లయ్య పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో విమోచన దినోత్సవ వేడుకలు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(పీసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ నైజాం రాక్షస పాలన నుండి విముక్తి పొంది భారత దేశంలో విలీనం జరిగిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని బుధవారం ప్రతీ గ్రామం లో జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు.మన్నెంపల్లి గ్రామం లో జరిగిన వేడుకల్లో మండల కార్యకర్తలు హాజరై సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరించారు.సెప్టెంబర్ 17 రోజున వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజం పై రజాకార్ల దౌర్జన్యాలకు మద్దతిచ్చినట్లేనా అని ప్రశ్నించారు.బీజేపీ అధికారం లోకి వస్తేనే తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవచ్చని,రాజాకార్ల పాలనకు వంత పాడే కాంగ్రెస్, బిఆర్ఎస్ లాంటి పార్టీ ల కుట్ర లను తెలంగాణ సమాజానికి తెలిసేలా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,సీనియర్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, కొండపాక ప్రభాకర్, వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు కోతి రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్,కామెర వెంకటేష్, దుర్గుంటి చంద్రశేఖర్ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం, మోతె కొమురయ్య, సుదగోని శ్రీనివాస్,ఇనుకొండ రమేష్,కందుకూరి ఈశ్వరచారి,అరుకాల సత్యనారాయణ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కనుల పండువగా శోభాయాత్ర**



**గంగాధర సెప్టెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోదైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని గంగాధర మండలంలోని మధురానగర్ లో విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు స్థానిక హనుమాన్ ఆలయం నుండి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు వరకు విశ్వకర్మ చిత్రపటాన్ని శావాపై ఉంచిభక్తిశ్రద్ధలతో, భజన కీర్తనలతో కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అఖండ దీపారాధన, విశ్వకర్మ భగవానునికి పంచామృత అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలు పండ్లు నైవేద్యం నివేదించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు ఎర్రోజు ప్రసాద్, మనమయ సంఘం మండల అధ్యక్షులు బుచ్చయ్య, కొత్తపల్లి సత్యనారాయణ, విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షులు పాములపర్తి రవీంద్ర చారితో పాటు కట్ట నరసింహచారి, కనపర్తి శ్రీనివాస్, బెజ్జంకి చంద్రమౌళి, వెగ్గళం కృష్ణ, గాలిపెల్లి గంగాచారి, శ్రీరామోజు మధు, వెగ్గళం ప్రవీణ్, కుంబోజి శంకర్, కొత్తపల్లి దయాసాగర్, శ్రీనివాస్, శ్రీధర్, వేములవాడ గోపాల్, వెంకటస్వామి, పాములపర్తి రామస్వామి, సంతోష్, బ్రహ్మయ్య, శ్రీ రామోజు లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**గంగాధర సెప్టెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోతెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మధురనగర్ గ్రామ బీజేపీ శాఖ తరుపున బూత్ అధ్యక్షులు వేముల గంగయ్య గారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా చొప్పదండి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ , బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ సదలా భాస్కర్, తూమ్ నారాయణ, వొడ్నాల రాజు, అర్ష రాజు, తూమ్ కరుణాకర్,ముదం అనిల్ కుమార్, పెంచాల రాములు, బైరి ప్రభాకర్ రెడ్డి, ఆదిపెల్లి పృథ్వి గౌడ్, గాలిపెల్లి శ్రీనివాస్, పెరుక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి SGF క్రీడల్లో ఎంపికైన సన్‌షైన్ స్కూల్ పెగడపల్లి విద్యార్థులు










**కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూన్యూస్):** కాల్వశ్రీరాంపూర్ మండలంలో నిర్వహించిన SGF క్రీడల్లో సన్‌షైన్ స్కూల్ పెగడపల్లి విద్యార్థులు ప్రతిభ సాధించారు.. అండర్-14 గర్ల్స్ కబడ్డీ జట్టు మండల స్థాయి విజేతగా నిలిచారు. పెద్దపల్లిలో జరిగిన జోనల్ స్థాయి క్రీడలకు విద్యార్థులు అర్హత సాధించారు. జట్టు ప్రదర్శించిన ఐక్యత, పోరాట పటిమ ప్రేక్షకులు, నిర్వాహకులను ఆకట్టుకుంది. అదేవిధంగా 8వ తరగతి విద్యార్థి చందు 600 మీటర్ల పరుగులో అద్భుత ప్రతిభ చూపించి డిస్ట్రిక్ట్ స్థాయికి ఎంపికవ్వగా, మరియు అక్షయ అండర్-14 గర్ల్స్ కబడ్డీలో తన శ్రేష్ఠతను ప్రదర్శించి డిస్ట్రిక్ట్ స్థాయికి ఎంపికైంది. ఈ సన్ షైన్ స్కూల్ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చాటుతున్నారని మరోసారి నిరూపించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అవి ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పుడూ ముందుకు వచ్చి పోటీలలో పాల్గొని, బహుమతులు సాధించి తమ పాఠశాల, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. అంతేకాదు, ఈ సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని గుర్తు చేశారు.ఆయనతో పాటు PET నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించేలా అవకాశాలు కల్పించేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని పాఠశాల యాజమాన్యం భరోసా ఇచ్చారు.

## చేనేత కార్మికులపై విజిలెన్స్ అధికారులు పెట్టిన కేసులను ఎత్తివేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సీజ్ చేసిన పవర్ లూమ్స్‌ను తిరిగి పునరుద్ధరించిన అధికారులు**



**గంగాధర సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపిన గర్షకుర్తి చేనేత కార్మికులు. గంగాధర మండలం గర్షకుర్తిలో గత నాలుగు రోజుల క్రితం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులు చేశారు. పవర్ లూమ్స్ ను సీజ్ చేసి, కలర్ బట్టలు నేస్తున్నారని నేపంతో చేనేత కార్మికుల పైన కేసులు నమోదు చేశారు. బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గర్శకుర్తి గ్రామానికి వెళ్లి చేనేత కార్మికులతో మాట్లాడారు. అధికారులు అక్రమంగా తమపై కేసులు నమోదు చేశారని కార్మికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు ఫోనులో మాట్లాడారు. చేనేత కార్మికులపై అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని, సీజ్ చేసిన పవర్ లోన్స్ తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో చేనేత కార్మికుల పై పెట్టిన కేసులను విజిలెన్స్ అధికారులు ఎత్తివేశారు. అంతేకాకుండా సీజ్ చేసిన పవర్ లూమ్స్ ను తిరిగి పునరుద్ధరించారు. గంటల వ్యవధిలోని తమపై పెట్టిన కేసులను ఎత్తివేయించడంతోపాటు, పవర్ లూమ్స్ తిరిగి పునరుద్ధరింపజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గర్శకుర్తి గ్రామ చేనేత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.



## శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం...



**హుజురాబాద్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):**హుజూరాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆలపించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ వేడుకల్లో భాగంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ, భారతదేశ ప్రజాస్వామ్య విలువలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ సాధన కోసం అమరులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీతతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర...

## - పోషణ మాసోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**తిమ్మాపూర్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):**ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంలో అంగన్ వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలకమైనదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలో మహిళా ప్రాంగణంలో పోషణ మాసోత్సవం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసినవారవుతారని ఆయన పేర్కొన్నారు. అంగన్ వాడీ కేంద్రాలపై ప్రజల్లో కొంత అపనమ్మకం ఉందని, వారిలో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల అంగన్ వాడీ కేంద్రాల పనితీరు ఎంతో మెరుగుపడిందని, ప్రైవేటు పాఠశాలలు ధీటుగా పని చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల నుంచి ఆదరణ పొందడం కోసం ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు పోవాల్సిన అవసరం లేదని, అంగన్వాడీ టీచర్ల పనితీరే మనకు ప్రచార అస్త్రాలు కావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల్లో చేరిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, పోషక విలువలతో కూడిన బలవర్ధక ఆహారాన్ని అందించాలని, కోడి గుడ్లతోపాటు కూరగాయలు,ఆకుకూరలు విరివిగా ఇవ్వాలన్నారు. చిన్నప్పటి నుంచి పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. పోషణ మాసాన్ని ఒక నెలకే పరిమితం చేయకుండా సంవత్సరం పొడుగునా కొనసాగించాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించడమే కాకుండా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ








కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, ఇంచార్జీ సీడీపీవో శ్రీలత, తిమ్మాపూర్ మండల తహశీల్దార్ కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారావుతోపాటు ప్రాంగణం పరిధిలోని మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను

## అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుకు గురై మరణించిన సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటిపల్లి మాజీసర్పంచ్ పెద్దగొల్ల చెంద్రయ్య ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యంఅందించిన. అందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుజయపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు, పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సాయికుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటా మని ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెంద్రన్న, మునిపల్లి కురుమ సంఘం అధ్యక్షులు మల్లేశం,గడ్డంభాస్కర్,పెద్దలోడిరాజు మాజీ ఉపసర్పంచ్ అంజన్న, భాస్కర్, నర్సింహారెడ్డి,మోహన్ రెడ్డి, సికిందర్ రెడ్డి, రవి,నర్సింహారెడ్డి,సుధాకర్ గౌడ్,అశోక్, భూషణం,రాజు రెడ్డి,మండల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం జహీరాబాద్ నియోజకవర్గంలోని మగ్దొంపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ సంగమేశ్వర్ కుమారుడు ధ్రువన్ష్ తొట్టెల (నామాకరణం) కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పి ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మొగ్దంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, గ్రామ అధ్యక్షులు జంషీద్ పటేల్ , మైనార్టీ నాయకులు, ఇంతియాజ్, మోసిన్ ,మండల ఉపాధ్యక్షులు గడ్డం భాస్కర్, మండల సీనియర్ నాయకులు జోగు చంద్రయ్య, రైకోడ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చెన్న వీరయ్య స్వామి, మండల, మైనారిటీ సీనియర్ నాయకులు ఖుభోద్దిన్, సుల్తాన్,బండారి పాండు, హైద్లాపూర్ బక్కన్న , పోల్కంపల్లి ఆంజనేయులు, సుధాకర్,మునిపల్లి నవీన్, సురేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

## ● పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్








**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారతీయ ప్రముఖ శిల్పకారుడు, సృష్టికర్త విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన సేవ సమితి,జేపీ కాలనీలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, ఏర్పాట్లు నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ "విశ్వకర్మ జయంతి ప్రతి వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని, కృషి ప్రేరణను అందించే ప్రత్యేక దినంగా నిలవాలి. ప్రతి వ్యక్తి తన సామర్థ్యాన్ని విస్తరించి, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని అభివృద్ధిని సాధించాలి" అని ఉద్ఘాటించారు. విశ్వకర్మ జయంతి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పండుగగా గుర్తించబడింది. శిల్పకారులు,యంత్రకారులు, మెకానికల్ ఇంజనీర్లు, వృత్తిపరులు ఈ దినాన్ని తమ ఉపకరణాలు పవిత్రీకరించి, మంచి పనితీరుకు సంకల్పం తీసుకునే రోజుగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం, సంప్రదాయ పూజా విధానాలను కొనసాగించడం,సాంకేతికత అభివృద్ధిలో ప్రేరణ కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి, రుద్రారం శంకర్, చందు, యువజన సేవ సమితి అధ్యక్షులు విజయ్,రాజు గౌడ్, వీరేశ్,సంతోష్,శ్రీనివాస్, యువజన సేవ సమితి సభ్యులు, ఎండిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**నర్సంపేట సెప్టెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి,చెన్నారావుపేటపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. దుగ్గొండి మండలంలోని తొగ్గరాయి,మందపల్లి,మధిర, అడవిరంగాపురం గ్రామాల్లో దళిత వాడల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నారావుపేట మండలం లింగాపురం, ఉప్పరపల్లి, కోనాపురం,అక్కలచేడ, బోజేరువు, లింగగిరి, అమీనాబాద్ గ్రామాల్లోని దళిత వాడల్లో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత వాడల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం కొరకు 14 కోట్ల 50 లక్షలు నర్సంపేట నియోజకవర్గానికి మం జూరు చేయిం చడం జరిగిందని,ఈ నిధులతో అభివృద్ధి కార్యక్ర మాలు చేపడు తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.



# బండ్లగూడ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

## పలు వార్డుల్లో,కాలనీలో డ్రైనేజీ సమస్యల పరిశీలన





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలో బుధవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో పలు చోట్ల డ్రైనేజీ లైను చెత్తా, చెదారంతో పేరుకుపోయి ఉందని, వెంటనే పేరుకుపోయిన చెత్తను తొలగించాలని జిహెచ్ఎంసి సిబ్బందిని కార్పొరేటర్ ఆదేశించారు. బండ్లగూడలోని పారిశ్రామిక వాడలో గల పలు పరిశ్రమలలో నుండి వ్యర్థాలతో కూడిన కలుషిత నీరు బండ్లగూడ కాలనీలోనికి వస్తుండడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, రోగాలు కూడా వచ్చే ప్రమాదం ఉందని కార్పోరేటర్ అన్నారు. త్వరలోనే బండ్లగూడ పారిశ్రామిక వాడలో గల కంపెనీలను సందర్శించి ఫ్యాక్టరీలలో వాడిన వ్యర్థ నీరును ఏయే ఫ్యాక్టరీలలో నుండి వదులుతున్నారో కనిపెట్టి, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కాలనీ బిఆర్ఎస్ అధ్యక్షులు భరత్ కుమార్,పలువురు నాయకులు, పాల్గొన్నారు.




# జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు

## ● పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ తిరుపతి. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నాయకోటి రాజేష్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంజిన్నారం మునిసిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకల్లో జండాను ఆవిష్కరించిన మునిసిపల్ కమిషనర్ తిరుపతి. జాతీయ సమైక్యత గురించి సెప్టెంబర్ 17 విశిష్టత గురించి మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్ర మానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, కదీర్, నరేందర్, కృష్ణ, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, శ్రీధర్ గౌడ్, రామకృష్ణ, భీమ్ రావు,శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రమేష్,శాంతవర్మ రెడ్డి, శ్రీకాంత్, గణేష్, శ్రీనివాస్, బాలేష్, అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ తిరుపతి ని ఘనంగా సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల నాయకులు.



# బిజెపి నర్సంపేట కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినరాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట, సెప్టెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలంగాణ ప్రజల పోరాటం,సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వ ఫలితమే ఈనాడు తెలంగాణ ప్రాంతం,నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలను విముక్తులను చేసిన ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆ మహనీయులకు ఘన నివాళు లర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహా రాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,గంగిడి మహేందర్ రెడ్డి,దుంకదువ్వ రంజిత్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ,జిల్లా నాయకులు అచ్చ దయాకర్,జూలూరి మనీష్,కొంకిస విఘ్నేష్,మండలాల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ల పక్షాన ఉంటాం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రికి వినతి



**ఖమ్మం, సెప్టెంబర్ 17 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** మా ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్ట్ ల పక్షానే ఉంటుందని, ఎవరి పైన తప్పుడు కేసులు పెట్టబోదని జర్నలిస్టులు కూడా తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు, మరో ఇద్దరు రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదు చేయబడిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పొన్నెబోయిన పానకాలరావు, కిరణ్, నరేష్, బండారు శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పాషా, జోషేప్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 17(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు (బుధవారం) ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు సందేశం అందించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన, మహబూబాబాద్ జిల్లా స్వాతంత్ర్య సమరంలోనూ, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక పోరాటంలోనూ ఈ ప్రాంతం పోషించిన కీలక పాత్రను స్మరించారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో మహబూబాబాద్ రైతాంగం, కూలీలు సాగించిన భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్వామి రామానంద తీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి విప్లవ వీరుల త్యాగస్ఫూర్తిని గుర్తుచేసి, దాశరథి, బొమ్మకంటి సత్యనారాయణ, మహమ్మద్ రజబ్ అలీ వంటి మహనీయులు ప్రజాస్వామ్య స్థాపనకు చేసిన కృషిని వివరించారు. ప్రజా పాలనలో పారదర్శకతను పెంచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించి, స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...

## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో బిజెపి శ్రేణులు జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 చరిత్రలో మర్చిపోలేనిదన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే , తెలంగాణకు మాత్రం సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతం నాడు నిజాం పాలనలో నిజాం, రజాకర్ల దురాక్రమణలో కొనసాగిందని తెలిపారు. నిజాం నిరంకుశత్వ, రజాకర్ల ఆకృత్యాలు ,అఘాయిత్యాలు, రాచరిక పాలనతో తెలంగాణ సమాజం స్వేచ్ఛలేని జీవితాన్ని అనుభవించిందన్నారు. దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తుంటే, తెలంగాణ సమాజం మాత్రం స్వేచ్ఛ కోసం ఎదురు చూసిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న సైనిక చర్య ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టమని , ఆయన సమర్థత వల్ల హైదరాబాద్ రాజ్యం భారత్లో కలిసిందని చెప్పారు. పటేల్ ముందు నిజాం రాజు ఓటమిని ఒప్పుకొని తలొగ్గిన రోజు, చరిత్రలో నిలిచిపోయే రోజు1948 సెప్టెంబరు 17న అని తెలిపారు. తెలంగాణ సమాజానికి నిజమైన స్వాతంత్రం వచ్చింది సెప్టెంబర్ 17న అని, అందుకే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. పటేల్ కలలను ప్రధాని మోడీ నెరవేరుస్తున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్ , బండ రమణారెడ్డి, జానపట్ల స్వామి, సత్యనారాయణ, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు

# కురవి మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన యువ రైతులు...

- యూరియా పంపిణీలో అవకతవకలు - అర్హులైన రైతులకు నష్టం.
- రూ.266కే ఇవ్వాల్సిన యూరియాను రూ.300 వసూలు - యువ రైతుల ఆగ్రహం.
- ఒకరికి ఐదు బస్తాలు - మరొకరికి ఒక్క బస్తా కూడా రాక నిరసన.
- "అధికారుల నిర్లక్ష్యం, అవినీతి రైతు బతుకును దెబ్బతీస్తుంది.
- యువ రైతులు బేతమల్ల సహదేవ్, బానోత్ దేవేందర్, కొల్లూరి గణేష్.

**కురవి, సెప్టెంబర్ 17 (పి.సి.డబ్ల్యూ న్యూస్)** :మండలంలో యూరియా పంపిణీ అవకతవకలపై కురవి మండల తాసిల్దార్ కార్యాలయంలో యువ రైతులు బేతమల సహదేవ్, బానోత్ దేవేందర్, గణేష్ లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కురవి మండలంలోని నేరడ, కురవి, గుండ్రాతి మడుగు సొసైటీ లలో రైతులకు యూరియా పంపిణిలో అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా అవకతవకలకు పాల్పడ్డారని సమగ్ర విచారణ జరుపాలని తహసీల్దార్ కు వివరించారు. స్పందించిన కురవి తహసీల్దార్ సమగ్ర విచారణ జరుపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువరైతులు మాట్లాడుతూ.., ప్రభుత్వం సబ్సిడీ ధరకు అందించాల్సిన యూరియా బస్తాలు కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అర్హులైన వారికి చేరడం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు. భూమి పరిమాణం, సాగు పంటల ఆధారంగా సరైన కేటాయింపులు జరగకపోవడంతో కొంతమంది రైతులకు ఒక్క బస్తా కూడా దొరకకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "సబ్సిడీ పేరుతో ప్రభుత్వం ఇచ్చే సాయం రైతులకు చేరకపోవడం దురదృష్టకరమని, నేరడ, కురవి సొసైటీ లో ఒకే వ్యక్తికి ఐదు బస్తాల వరకు ఇవ్వడం, ఇంకొంతమందిని పూర్తిగా విస్మరించడం జరిగింది. ధర విషయంలో కూడా రైతులను మోసం చేశారు. రూ.266కే ఇవ్వాల్సిన యూరియాను "చిల్లర" లేదు అంటూ రూ.300 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. "రైతు బతుకుతో ఇలా ఆటలాడటం అసహనం కలిగిస్తోంది. చిల్లర లేదంటూ రూ.34 అదనంగా వసూలు చేయడం స్పష్టమైన దోపిడీ. ఈ అన్యాయంపై వెంటనే విచారణ జరిపి, అదనంగా వసూలు చేసిన డబ్బును రైతులకు తిరిగి చెల్లించాలి" అని హెచ్చరించారు. రైతు కోసం ప్రభుత్వం ఇస్తున్న ప్రతి రూపాయి రైతు చేతికి చేరాలి. అధికారులు, సొసైటీ సభ్యులు కలసి ఇలా రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతుల పంట వివరాలు మండల వ్యవసాయ అధికారుల దగ్గరలేవా ఇష్టం వచ్చినట్లుగా ఆన్లైన్ రావడం లేదనే షాక్ లతో రైతుల (తంబు) వేలిముద్ర, భూమి పత్రాలు లేకుండా టోకెన్లతో ఇష్టారాజ్యంగా యూరియా పంపిణి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారులు తమకు దగ్గర ఉన్న రైతులకు మూడు నుండి ఐదు బస్తాలు ఇచ్చారని ఆరోపణలు వస్తున్నాయని, అలాగే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పెసరా, కంది తదితర విత్తనాల పంపిణిలో అవకతకలు జరిగాయని సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి అదారాలతో కోర్టును ఆశ్రహిస్తామని తెలిపారు.



# ఘనంగా స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం







**మహబూబాబాద్,సెప్టెంబర్.17(పి.సి. డబ్ల్యూన్యూస్):** మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో "స్వస్థ నారి – స్వశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి మెగా మెడికల్ హెల్త్ క్యాంప్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. రామచంద్రునాయక్,లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచడం, సమగ్ర వైద్య సేవలను అందించడాన్ని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని అన్నారు. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో,అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందిస్తారు. వైద్య శిబిరాల్లో పొందిన సేవల వివరాలను ఆన్లైన్‌లో సమయానుసారంగా నమోదు చేయాలని సూచించారు. శిబిరాల్లో ప్రసూతి వైద్యం, చిన్నపిల్లల ఆరోగ్య పరీక్షలు, కంటి, దంత, సైకియాట్రి, డెర్మటాలజీ వంటి రంగాల్లో వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. గర్భిణీ మహిళలకు అవసరమైన పరీక్షలు, చిన్నారులకు టీకాలు అందజేసి, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే, పౌష్టికాహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని, గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా కార్డులు జారీ చేస్తారు. ఆయుష్మాన్ భారత్ %-% ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన కార్డులు అందజేస్తారు అని అన్నారు. ఈ శిబిరంలో 371 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం జరిగింది. ప్రతిరోజు ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్యాంపులు నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, జిల్లా వైద్యశాఖఅధికారి డా. బి. రవి రాథోడ్, డా. చింత రమేష్ (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్), డా. శ్రీనివాసరావు (జిజిహెచ్ సూపర్డెంట్), డా. ఎల్. వెంకన్న (మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్), డా. సుధీర్ రెడ్డి (డిప్యూటీ డీఎంహెచ్‌ఓ), డా. సారంగం, డా. లక్ష్మీనారాయణ, డా. నాగేశ్వరరావు, డాక్టర్ విజయ్ కుమార్ (ప్రోగ్రాం ఆఫీసర్లు), డా. చైతన్య (స్వస్థ పరివార్ అభియాన్), డాక్టర్ మౌనిక, డాక్టర్ సాగర్, స్పెషాలిటీ డాక్టర్స్,డాక్టర్ శ్రీవిద్య గైనకాలజిస్ట్, పీడియాట్రిక్ డాక్టర్ దివ్య, ఈఎన్టీ డాక్టర్ సతీష్ నాయక్, ఆప్తమాలాజి, డాక్టర్ కవిత, అనస్తీసియా డాక్టర్ కోటేశ్వరరావు, డెంటిస్ట్ డాక్టర్ అన్నపూర్ణ, సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస సౌమ్య, చర్మ డాక్టర్ అర్జున్. స్పెషలిస్ట్ డాక్టర్ అర్జున్, కెవి రాజు (హెల్త్ ఎడ్యుకేటర్), పురుషోత్తం, గీత, రామకృష్ణ (సబ్ యూనిట్ ఆఫీసర్), వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ అర్జున్, డాక్టర్ సాగర్,నీలోహన (డిపిఎం), శ్రీనివాస్, స్వామి, అనిల్ కుమార్ (సీసీ), సౌమిత్, ఉమాకార్, సాయికుమార్, వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు, కంబాలపల్లి,యుపిఎస్సి, మల్యాల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమసంబంధం కోసమే సుఫారీ పేరుతో జైలుకు...?

## విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న మాజీ సర్పంచ్




**ఖమ్మం, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వివాహేతర సంబంధం కోసమే అడ్డు తొలగించుకునేందుకు సుఫారీ సృష్టించి అక్రమ కేసు పెట్టించి జైలుకు పంపారని ముదిగొండ మండలం సువర్ణపురానికి చెందిన తోట మౌనిక ఆరోపించింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట మౌనిక తన తండ్రితో కలిసి మాట్లాడుతూ.. ముదిగొండ మండలం సువర్ణ పురం గ్రామానికి చెందిన తోట ధర్మారావుతో 15 సంవత్సరముల క్రితం వివాహం జరిగి ఇద్దరు కుమారులని తెలిపింది. మొదటి నుండి తన భర్త అనుమానం వ్యక్తం చేసేవాడని ఎవరితో మాట్లాడిన అక్రమ సంబంధం అంతకట్టేవాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి చుట్టూ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాడని పేర్కొంది. అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని తెలిపింది. తనను అడ్డు తొలగించుకునేందుకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం సృష్టించి సుపారి మర్డర్ ప్లాన్ చేసుకొని, ఇటు మా తల్లిగారి ఊరు, అటు అత్తగారు ఊరు కాకుండా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎంక్వైరీ పేరుతో పిలిపించి తనకు తెలియకుండానే జైలుకు పంపారని ఆరోపించింది. జైలు నుండి వచ్చిన తర్వాత ఇంటికి, తన ఫోనుకు ఉన్న సీసీటీవీ అనుసంధానం వలన వారి అక్రమ సంబంధం బయటపడిందని తెలిపింది. ఇట్టి విషయమై ముదిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపింది తనతో వివాహం జరిగి వేరే మహిళలతో అక్రమ సంబంధం, తన పెద్ద కుమారుడిని చూడనీయకుండా వేదనకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకుంది.

# ఘనంగా తెలంగాణ ప్రజపాలన దినోత్సవం







**నర్సంపేట సెప్టెంబర్ 17,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 17 సెప్టెంబర్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలో పాల్గొని,జాతీయ జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే మాధవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే దొంతి మదవరెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి,యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పేర్కొన్నారు.అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం నిరంకుశ పాలనను అంతమెందించి, ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,పిసీసీ సభ్యులు పెండె రామానంద్,పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్,మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ,జిల్లా ఓబిసి అధ్యక్షుడు ఓర్స్ తిరుపతి,నర్సంపేట మండలం అధ్యక్షులు కత్తి కిరణ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు కీర్తి,మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మెట్టు కుమార్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలు, శిశువుల ఆరోగ్యం కొరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.మహిళలు మరియు శిశువుల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వస్థ నారి,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబంగా నిలువ గలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం బుధవారం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వస్థ నారి,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీలు, చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, వైద్య సేవలు, మందుల పంపిణీ,ఆరోగ్య సూచనలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని డివిజన్ పరిధిలోని స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నేత్రావతి,స్టాఫ్ నర్స్ యశోద,హంసరాని, కవిత, నుస్రత్, అపర్ణ, పుష్పలత, సునీత పాల్గొన్నారు.



# చిలుకోయలపాడులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ కార్యదర్శి





**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలం చిలుకోయలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండాను గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణకు స్వతంత్రం రాలేదని,భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ రాజ్యం భారత యూనియన్?లో విలీనం కాలేదు. 1948, సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్లో విలీనం చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో 562 సంస్థానాలు ఉండగా, కేరళ, గుజరాత్, కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు మినహాయించి మిగతావన్నీ భారత యూనియన్లో విలీనం అయ్యాయి. పై సంస్థాలన్నింటిలో హైదరాబాద్ సంస్థానం పెద్దది. 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు జరిగిన ఆపరేషన్ పోలో ద్వారా భారత్ యూనియన్ లో హైదరాబాదును విలీనం చేయడం జరిగింది. తదనంతరం అన్ని రాష్ట్రాలు కూడా విలీనం కావడం జరిగింది. తదనంతరం అన్ని రాష్ట్రాలు కూడా విలీనం కావడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేరయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడుగుల వెంకన్న, సీరోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజల్లో తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా ఎస్పీ వారితో పంకజ్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ,సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళు లుర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం,పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.సంగారెడ్డి జిల్లా ప్రగతి నివేదిక చదివి ప్రజలకు వినిపించారు. ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీ.జి.ఐ.సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,జిల్లా కు చెందిన వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేసిన ఎమ్మెల్యేలు

**సమైక్య దినోత్సవాన్ని కొన్ని పార్టీలు విభజన, ద్వేషం కోసం ఉపయోగిస్తున్నాయి**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన చింత**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు,మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం ను ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కొన్ని పార్టీలు జాతీయ సమైక్యత దినోత్సవం ను విభజన దినోత్సవం గా చిత్రీకరించి ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టేలా ప్రయత్నించాయని ఎద్దేవా చేశారు.జాతీయ సమైక్య దినోత్సవం ప్రజలను విడదీయడం కోసం కాదు కలసి ఉంచడం కోసం అని అందుకే దీన్ని మనం జాతీయ సమైక్యత దినోత్సవంగా పిలుస్తాం అని ఆయన అన్నారు.రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ ,24 గంటల విద్యుత్ ఇవ్వన్ని ప్రజలకు ఉపయోగపడుతున్నపుడు అదే నిజమైన సమైక్యత ఉత్సవం అని గత ప్రభుత్వ కార్యక్రమాలను కొనియాడారు. కెసిఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, హకీమ్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ లు బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, నాయకులు డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండు,చింత సాయినాథ్ ,పట్టణ ఆర్ వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కార్యదర్శి వీరేశం, మాజీ కౌన్సిలర్ లు విష్ణు , జలంధర్, యువత అధ్యక్షులు వాజిత్, పరుశురాం నాయక్, కో ఆప్షన్ షకీల్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ

- సీరోల్ మండల తాసిల్దార్ పున్నం చందర్



**సీరోల్ సెప్టెంబర్ 17 (పీ.సీ. డబ్ల్యూ న్యూస్):** మండలం కాంపల్లి ఉన్నత పాఠశాలలో సిరోల్ మండల తాసిల్దార్ పున్నం చందర్ మధ్యాహ్న భోజనశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది,పాఠశాలలో చుట్టూ ఉన్న పరిసరాలను, జరుగుతున్న అభివృద్ధినీ పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

# పరిసరాల శుభ్రత.. ఆరోగ్యాలకు భద్రత...




**కురవి సెప్టెంబర్ 17(పి.సి.డబ్ల్యూ న్యూస్):**స్వచ్ఛహెూత్సవ-స్వచ్ఛత హి సేవా-2025లో భాగంగా మండల ఎంపీడీవో కే.వీరబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. 365 హైవే జాతీయ రహదారి చుట్టుపక్కల సేవాదానం కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సహకారంతో పరిశు భ్రత శ్రమదానం, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ,వ్యర్థాల తొలగింపు పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమం నిర్వహణ, పర్యావరణహితమైన పండగ నిర్వాహణ చేసుకోవాలని వ్యర్థపదార్థాలు చెత్త చెదారం గ్రామ ప్రజలు రోడ్లపైన గాని సైడ్ డ్రైనేజీలో పడకుండా డస్ట్ బిన్ వాడాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త ను డస్ట్ బిన్ లో ఉంచి గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ట్రాక్టర్ చెత్తను సేకరించినప్పుడు అందులో పడేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కడారి స్వరూప,ఏపీయం కే. దుర్గారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి,మండల సమైక్య కమిటీ కో-నేటర్ రామారావు,ఉషారాణి,సరోజిని,మంగమ్మ,సతీష్, వెంకటరమణ, అకౌంటెంట్ శోభ,కోశాధికారి శారద,ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్ట్ నాగరాజు,నిపున్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- సీరోల్ తాసిల్దార్ పున్నం చందర్**

**- గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో గౌస్**

**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్)**సీరోల్ మండలం తాసిల్దార్ కార్యాలయలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల ఎమ్మార్వో పున్నం చందర్,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో పారదర్శకతను పెంచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించి,స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌస్, రెవిన్యూ ఆర్ఐలశ్రావణి, శ్రావణి, జూనియర్ అసిస్టెంట్ లు లోకేష్, సుమన్, జ్ఞానేశ్వర్, భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

● పాల్గొన్న పటాన్చెరువు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సురేష్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** 17ను తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు డివిజన్ పరిధి జిహెచ్ఎంసి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశానికి 1947 లోనే స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం పాలకుల కబంధ హస్తాల్లో బందీ అయి ఉన్న మన తెలంగాణ,హైదరాబాద్ నవాబుల చేతులలో నుండి ఆపరేషన్ అపోలో ద్వారా విముక్తి పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చుకుందని తెలిపారు. ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు ఈ రోజు ఎంతో ప్రత్యేకమైన దినమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సురేష్ కుమార్, పటాన్చెరు పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బండ్లగూడ కాలనీ బిఆర్ఎస్ అధ్యక్షులు భరత్ కుమార్, జిహెచ్ఎంసి సిబ్బంది, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19న తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే జిఎంఆర్

**వేడుకలు నిర్వహించ వద్దని కార్యకర్తలకు, అభిమానులకు విజ్ఞప్తి.**

**నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించండి..**

**పుట్టిన రోజున సన్నిహితులతో కలిసి తిరుమల పర్యటన.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ ఏడాది సెప్టెంబర్ 19న తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంలేదని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు,కార్యకర్తలు నియోజకవర్గం ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారు. కుల మతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆప్యాయత,ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# పోలీసు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 17(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 8:45 గంటలకు జిల్లా ఎస్.పి. సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది. ఆనాటి కేంద్ర హెూమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యాసిస్తూ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయం అని, ఇది "ప్రజల పాలన" అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి, మన వంతు కృషి చేయాలని అన్నారు. చివరగా, ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది అన్నారు.




# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం.







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 8:45 గంటలకు జిల్లా ఎస్.పి. శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, జాతీయ జెండాను ఆవిష్కరించి,సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది. ఆనాటి కేంద్ర హెూమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు రేడియోలో ఉపన్యాసిస్తూ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నాం అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ,ప్రతి పల్లె,ప్రతి వాడ,ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయం అని,ఇది ప్రజల పాలన అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ, తెలంగాణ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి,మన వంతు కృషి చేయాలని అన్నారు. చివరగా,ఈ ప్రజాపాలన దినోత్సవం ప్రజల కోసం సేవాభావం, సమానత్వం,న్యాయం అనే విలువలను గుర్తు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డి.యస్.పి. సత్తయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి,యస్.బి. ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఐ.టి. ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, ప్రవీణ్ రెడ్డి,సదా నాగరాజు, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, యస్.బి., డి.సి.ఆర్.బి. యస్.ఐ.లు సూపరింటెండెంట్ లు అశోక్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు...









**హుజూరాబాద్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్‌లోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో బుధవారం రోజున ముందస్తు బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాలకు వచ్చిన అతిథులకు విద్యార్థులు బతుకమ్మలను అందించి, కోలాటాలతో, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ నరేందర్ రెడ్డి, ప్రణవ్ బాబు కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, హుజూరాబాద్ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమని, పూలతో చేసిన బతుకమ్మను పూజించడం గొప్ప విషయమని అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఆడపడుచులు బతుకమ్మ పాటలకు ఆడిపాడతారని చెప్పారు. తమ పాఠశాలను ఆదరించి, రెండో సంవత్సరంలోనే 600 అడ్మిషన్లు ఇచ్చి ప్రోత్సహించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడి చదవాలని, తమ కెరీర్‌ను చిన్న వయసులోనే నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం డాక్టర్ నరేందర్ రెడ్డి, ప్రణవ్ బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి బతుకమ్మ పాటలకు కోలాటం నృత్యం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రణవ్ బాబును, ఇతర కాంగ్రెస్ నాయకులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించింది. ఇటీవలే 'అవుట్ స్టాండింగ్ ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేటర్' అవార్డు అందుకున్న డాక్టర్ నరేందర్ రెడ్డిని ప్రణవ్ బాబు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య, మహిళా టౌన్ ప్రెసిడెంట్ యేముల పుష్పలత, మండల మహిళా ప్రెసిడెంట్ రాధా, హనుమాన్ టెంపుల్ చైర్మన్ శంకర్ తదితరులతో పాటు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...



**- కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ జిల్లా,సెప్టెంబర్17(పీసీడబ్ల్యు న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో బిజెపి శ్రేణులు జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 చరిత్రలో మర్చిపోలేనిదన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే, తెలంగాణకు మాత్రం సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతం నాడు నిజాం పాలనలో నిజాం, రజాకర్ల దురాక్రమణలో కొనసాగిందని తెలిపారు. నిజాం నిరంకుశత్వ,రజాకర్ల ఆకృత్యాలు ,అఘాయిత్యాలు, రాచరిక పాలనతో తెలంగాణ సమాజం స్వేచ్ఛలేని జీవితాన్ని అనుభవించిందన్నారు. దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తుంటే, తెలంగాణ సమాజం మాత్రం స్వేచ్ఛ కోసం ఎదురు చూసిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న సైనిక చర్య ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టమని, ఆయన సమర్థత వల్ల హైదరాబాద్ రాజ్యం భారత్లో కలిసిందని చెప్పారు. పటేల్ ముందు నిజాం రాజు ఓటమిని ఒప్పుకొని తలొగ్గిన రోజు, చరిత్రలో నిలిచిపోయే రోజు1948 సెప్టెంబరు 17న అని తెలిపారు. తెలంగాణ సమాజానికి నిజమైన స్వాతంత్రం వచ్చింది సెప్టెంబర్ 17న అని, అందుకే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. పటేల్ కలలను ప్రధాని మోడీ నెరవేరుస్తున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి, జానపట్ల స్వామి, సత్యనారాయణ, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి...

● అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం







మానకొండూర్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు అవసరైన ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, పోలీసు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా నవరాత్రోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేయాలన్నారు. అంతేకాకుండా చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులంతా సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవోలు వరలక్ష్మి, శ్రీనివాస్, వేముల సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, కె.ప్రవీణ్, తహసీల్దార్లు విజయ్ కుమార్, పార్థసారథి, కె.శ్రీనివాస్ రెడ్డి, జె.నరేందర్, చంద్రశేఖర్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, తిమ్మాపూర్ ఎస్ఐ కె.శ్రీకాంత్ గౌడ్ తోపాటు పలువురు ఎంపీవోలు పాల్గొన్నారు.**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీపీవోలు** ఇటీవల నియోజకవర్గం వ్యాప్తంగా కొత్తగా బదలీపై వచ్చిన జీపీవోలు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బుధవారం వారంతా ఎమ్మెల్యే కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారంతా పరిచయం చేసుకున్నారు.

# వరల్డ్ మోస్ట్ పాపులర్ లీడర్ ప్రధాని మోదీ...

● మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు..







కరీంనగర్ రూరల్, సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):భారత ప్రధాని నరేంద్ర మోది వరల్డ్ లోనే మోస్ట్ పాపులర్ లీడర్ స్థాయి లో ఉన్నారని , ప్రపంచ దేశాలు మొత్తం ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు ప్రారంభించి మాట్లాడారు. సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోడీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు. ఈ విజయం మోడీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు. ముఖ్యంగా 2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని , ఇప్పటివరకు 18 దేశాలు మోదీ కి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు. ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు. ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడని , నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ, భారతదేశ దిశ దశ ను మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత , సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మై భారత్, యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు...

- వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాస, ఉపన్యాస పోటీలు...





కరీంనగర్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్): మై భారత్, యువతరం యూత్ అసోసియేషన్ సదాశివ పల్లి ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద పీజీ కళాశాలలో (వికాస్ దివాస్) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి ఏ.సర్వజిత్, ద్వితీయ బహుమతి బి. సాత్విక,తృతీయ బహుమతి సాయి తన్మయి గెలుపొందారు,ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి ప్రసంజిత్, తృతీయ బహుమతి ఎస్. దుర్గ భవాని, గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ , యువతరం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బుసరాకేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనపురి సాగర్ లతోపాటు కళాశాలవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు తీవ్రంగా పంట నష్టం..! దిక్కుతోచని పరిస్థితిలో రైతాంగం..?

● పంట నష్టం జరిగిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్): సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలో అధిక వర్షాలకు రైతులు వేసిన పంటలన్నీ చాలా ఎకరాల్లో నీట మునిగి తీవ్రంగా పంట నష్టం జరిగిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మునిపల్లి మండల పర్యటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కుంభవృష్టిగా వర్షాలు కురియడంతో రైతులు పండించే వరి,సొయా,మినుము, పత్తి పంటలు వేల ఎకరాలు నీట మునిగి పోయాయాని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడి అంతా నీటిపాలైందని అన్నారు. రైతులకు చాలా నష్టం వచ్చింది వెంటనే ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి, నష్టం జరిగిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేవిదంగా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.వచ్చే సీజన్ కు రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని ప్రభుత్వంని విన్నవించారు.రైతులకు ఏ ఇబ్బంది కలిగించిన వారి పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదోడి ఆరోగ్య,ఆర్థిక సమస్యలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

● 3.25 లక్షల విలువగల సీఎం సహాయనిధి చెక్కుల అందజేత ● కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం వేల కోట్లు ఖర్చు: నీలం మధు ముదిరాజ్..





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్): పేదోడికి సీఎం సహాయనిధి ఆరోగ్య, ఆర్థిక భరోసా కల్పిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఇస్నాపూర్ మున్సిపాలిటీ–తిప్పగుడిసే సుజాత (60,000), కరణం మంజుల (60,000/–),తిప్పగుడిసే నవీన్(30,000), చిట్కుల్ పరిధిలోని మన్నే వెంకటేష్ (60,000), బొల్లారం మున్సిపాలిటీ – రెడ్డి లక్ష్మణ్ రావు (60,000), గుమ్మడిదల మున్సిపాలిటీ – తుడుం రాజమ్మ (?55,000/–) మొత్తం ?3,25,000/– విలువగల సీఎం సహాయనిధిచెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు వారి కుటుంబీకులు, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, దానయ్య, ముత్తంగి అశోక్, తుడుం శ్రీనివాస్, గారెల మల్లేష్, మన్నె రఘు, భిక్షపతి రెడ్డి, గోపాల్, గారెల శ్రీనివాస్, దశరథ్, అనిల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ సాధించుకున్నాం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి

చిట్యాల సెప్టెంబర్ 17 (పీసిడబ్ల్యూ న్యూస్): చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం మరియు ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. జాతీయ గీతాన్ని ఆలపించి అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తిరుపతి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పరిపాలన నుంచి మొగలు సామ్రాజ్య వాదుల నుండి మన రాష్ట్రం విముక్తి చెంది ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని మొగల్ సామ్రాజ్యవాదుల చేర నుండి విముక్తి అయిన రోజు సెప్టెంబర్ 17 గత పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి గత పది సంవత్సరాల నిరంకుశ పాలన నుండి విముక్తి చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో సురక్షితంగా సుభిష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలుచేసి పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి వర్యులు సుపరిపాలన అందిస్తూ మన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ అభ్యర్థులందరినీ గెలిపెంచాలని అన్నారు.రాష్ట్ర నాయకులు దొబ్బెట రమేష్ , చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ , రాష్ట్ర నాయకులు జ్యోతి రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, చిట్యాల టౌన్ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ , మార్కెట్ డైరెక్టర్ మట్టికే రవీందర్, గుంటూరు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు , నాయకులు కొరిసాంబశివుడు, సరిగమల సదానందం, గుర్రపు నరసయ్య, క్యాత మార్కండేయ ,పిట్టల సాంబయ్య చిలుముల రాజమౌళి ,శనిగరపు మొగిలి ,దేవేందర్ రావు ,మేకల రాజయ్య, కట్కూరి సుమన్, మెరుగు సంపత్ పాల్గొన్నారు.







# బిఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ,జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు...

కరీంనగర్,సెప్టెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):భారతీయ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ విశ్వకర్మ మొట్టమొదటి ఇంజనీరు,సమస్త పనిముట్ల సృష్టికర్త,శ్రామిక వర్గానికి ఆది దేవుడు. శ్రమకు,సృజనాత్మకత కు, నైపుణ్యానికి, ప్రాధాన్యతనిస్తూ కష్టపడి పనిచేసే ప్రతి కార్మికున్ని గౌరవించుకోవాలని,17 విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకొని,సెలవుదినంగా ప్రకటించాలని బిఎంఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రావణ్,తొర్తి శ్రీనివాస్,నాయకులు దేవరనేని మహేందర్ రావు,విక్రమ్,గుర్రం వెంకటేష్, రవి,శ్రీనివాస్,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట

- వార్షికోత్సవ సభలో పాల్గొన్న బీవీ రాఘవులు, చుక్క రాములు





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ చరిత్రలో ప్రజలు జ్ఞాపకం పెట్టుకునే రోజు.ఎందరో మాట్లాడుతున్నా వాస్తవాలు తెలుసుకోవాలి.17 తేదీన రాష్ట్రంలో మూడు రాజకీయ శక్తులు నిర్వహిస్తున్నాయి.మా వల్లే విలీనం అయిందని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటుంది.పోరాటం చేసింది, విలీనం కావడానికి కారణం కమ్యూనిస్టు పార్టీ. పోరాటం వల్లే నైజం లొంగింది.ప్రజా రాజ్యం ఏర్పడుతుందని కాంగ్రెస్ భయపడింది.నైజాం కు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎక్కడా పోరాడలేదు.బీజేపీ తాము సాయుధ పోరాటం చేసినట్లు పోస్టర్లు పెట్టడం, ఉపన్యాసాలు ఇవ్వడానికి అర్హత లేదు.కమ్యూనిస్టు పార్టీ వారసులం మేము, మాకు అర్హత ఉంది. మేము జరుపుకుంటాం.బీజేపీ సాయుధ పోరాటంలో ఒక్క పాత్ర లేదు.నైజాం కు వ్యతిరేకంగా బీజేపీ, RSS ఒక్క ఫోటో, ఒక్క పోరాటం, ఒక్క ప్రకటన లేదు.RSS సిద్ధాంతం హిందువు రాజులు పరిపాలన చేయాలి అని.రాజరికాలు ఉండాలి, సంస్థానాలు ఉండాలని కోరుకున్న వాళ్ళు విమోచన దినోత్సవం చేసుకోవడం ప్రజలను మోసం చేయడానికి.ప్రభుత్వానికి నైతిక విలువ లేదు.RSS నిజాం కు తేడా లేదు.కమ్యూనిస్టులు పోరాటాలు, అరెస్ట్ అయింది, జైళ్లకు వెళ్లిన చరిత్ర మాది.బ్రిటిషు కు అనుకూలంగా RSS అనుకూలంగా ఉంది.ఒకరికి ఒకరు అండగా ఉండాలని ఒప్పందం చేసుకున్నారు.ప్రస్తుతం బీజేపీ దేశంలోని రైతుల భూములు లాక్కుని కార్పొరేట్లకు అప్పగిస్తుంది. వేల ఎకరాలు భూములు తీసుకుని కొత్త రకాల భూ స్వాములను సృష్టిస్తున్నారు.అత్యున్నత విజ్ఞానం మాతృభాషలోనే వస్తుంది. అందుకే వేరే దేశాలు ముందుకెళ్తున్నాయి.

# ఘనంగా పెరియార్ 146వ జయంతి



## పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుడిసెల శ్రీహరి



పెరియార్‌కి నివాళులర్పిస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న మహిళా నాయకులు, విద్యార్థులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాల వద్ద సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ హబ్ సెంటర్, మహనీయుల విగ్రహాల వద్ద పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో దళిత, బహుజన ఉద్యమ మార్గదర్శి పెరియార్ రామసామి 146వ జయంతి వారోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక గుడిసెల శ్రీహరి, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మహనీయులకు క్యాండిల్ తో నివాళులర్పించి, జయంతి ఉత్సవాల్లో భాగంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన కులాల ఆత్మగౌరవం కోసం పోరాడి స్వాభిమాన ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు పెరియార్ అని అన్నారు. మహిళల విముక్తి కోసం దేవదాసి వ్యవస్థని నిర్మూలించారని, వితంతులకు వివాహాలు చేసి చరిత్రని తిరగరాసాడని, మహిళ చదువు కోసం అహర్నిశలు పరితపించిన గొప్ప మహనీయుడుగా పెరియార్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన బ్రాహ్మణ ఆధిపత్యం, మతపరమైన మూఢనమ్మకాలు, వివాహ ఆచారాలను నిర్మూలించడానికి ప్రయత్నించారని అన్నారు. పెరియార్ హేతువాదం , ఆత్మగౌరవం , మహిళల హక్కులు, కుల నిర్మూలన సూత్రాలను ప్రోత్సహించారని అన్నారు. భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రం ఆయన జన్మదినాన్ని 'సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటారని అన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పైపుల ద్వారా త్రాగు నీటిని అందించిన ఘనత కేవలం పెరియార్‌కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు జిఎ జ్యోతి కుమార్, సలహాదారులు ఏల్పుల కనకయ్య, ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, దళిత ఐక్య సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఉపాధ్యక్షులు అక్క ఉమ, దుబాసి రవి, సహాయ కార్యదర్శి అక్కు కృష్ణ, గుడిసెల స్వామి, ప్రచార కార్యదర్శి గుడిసెల చంద్రమౌళి, రవి రాజ్, నాయకులు ఉంద్రాల రవి, రాచకొండ ప్రసాద్, మహిళా నాయకులు గుడిసెల రేణుక, సరిత, అరేపెల్లి ఆనంద్, ఎంజల కుమార్,పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పట్టించుకోని కలెక్టర్ ప్రావిణ్య

- అధికారం ఎవరికి శాశ్వతం కాదు...!అధికారంలోకి వచ్చాక వడ్డీతోసహా చెల్లిస్తాం
- అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు వారికి మంచిది కాదు
- ప్రభుత్వాలు మారుతుంటాయి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- కలెక్టర్ ప్రావీణ్య అలా మాట్లాడడం బాధ కలిగించింది: ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఉన్న వదిలేది లేదు అని ఎమ్మెల్యే మాణిక్ రావు ధ్వజమెత్తారు.సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై అదనపు కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాటాడుతూ ప్రజలకు అత్యవసరమైన సమస్యలు గుర్తించి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేశాం. అభివృద్ధి అడ్డుకునేలా గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు చేశారు.గత ప్రభుత్వంలో మంజూరు అయినా పనులు ప్రారంభించి, నియోజకవర్గానికి ఎన్ని కోట్ల నిధులు తీసుకొచ్చినా స్వాగతిస్తాం, సహకరిస్తాం. సంగారెడ్డి, సదాశివపేట SDF నిధులు, సంగారెడ్డి, సదాశివపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, టి యు ఎఫ్ఐడిసి, ఎం ఆర్ ఆర్ గ్రాంట్, ధోభీ ఘాట్, మినీ హజ్ హౌస్ రూ.2 కోట్ల నిధులు, ఎంపీపీ బిల్డింగ్ పెండింగ్ రూ.85 లక్షలు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అదనపు కలెక్టర్ కోరారు.బేగంపేటలో ఫిషరీస్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించాలని కోరారు.సంగారెడ్డి సదాశివపేట మున్సిపల్ లో పెండింగ్ లో ఉన్న వెజ్ నాన్ వెజ్ బిల్డింగ్ ను పూర్తి చేయాలని కోరారు.సంగారెడ్డి బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించింది. నాణ్యతగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. పలుమార్లు నియోజకవర్గ సమస్యలపై వినతులు ఇచ్చిన ఉపయోగంగా లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో కాంగ్రెస్ నేతలు ఏకపక్షంగా మంజూరు చేసుకోవడానికి అధికారులు ఏకపక్షంగా సహకరిస్తున్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో మంజూరైన ఎలాంటి పనులైనా కూడా ప్రభుత్వ అధికారులు ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు. **కలెక్టర్ పై ఎమ్మెల్యే మాణిక్ రావు అసంతృప్తి.** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తీరుపై జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలు ఎన్నుకున్న శాసన సభ్యుణ్ణి అవమానపరిచే విధంగా కలెక్టర్ మాట్లాడడం బాధాకరం అని వాపోయారు.ఎమ్మెల్యేకు పూర్తిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే అర్హత ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నామని జిల్లా ఇంచార్జి మంత్రి 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇస్తే కలెక్టర్ ప్రావీణ్య పట్టింపు లేని సమాధానాలు చెప్తున్నారని అన్నారు.ఎక్కడైనా 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని GO ఉందా అని కలెక్టర్ ప్రావీణ్య ఎదురు ప్రశ్నించడంతో బాధ కలిగించిందిని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఇంచార్జి మంత్రి చెప్పినా కానీ కలెక్టర్ లెక్క చేయకపోవడం ఏంటని అన్నారు. నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఇందిరమ్మ కమిటీలు వేసి ఇందిరమ్మ ఇళ్లు మొత్తం కాంగ్రెస్ నాయకులకే ఇస్తున్నారు. వారికి ప్రభుత్వ అధికారులు మద్దతు ఇస్తున్నారు అని అన్నారు.అధికారులు తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సాయి కుమార్, కొండల్ రెడ్డి, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు మేకల గ్రామ సొసైటీల ఎన్నికలు నిర్వహించాలి

## గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

## కంఠాయపాలెం గ్రామంలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తొర్రూర్ సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గొర్రెలు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో గ్రామ సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించక దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికలు జరపకుండా గత ప్రభుత్వం సహకార సొసైటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సొసైటీల ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో సహకార సొసైటీలు నిర్వీర్యం కాకుండా పరిరక్షించాలని అన్నారు. గొర్రెలు మేకల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించకపోయేసరికి వెటర్నరీ హాస్పటల్లలో వైద్యులతో మాట్లాడే వారు లేక గొర్ల కాపర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో వెటర్నరీ హాస్పిటల్లలో గొర్ల మేకలకు అన్ని రకాల మందులు అందజేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఏ ఒక్క వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉండడం లేదన్నారు. గొర్ల కాపర్లు మేకలకు వ్యాక్సిన్లు మందులు కొనలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వెటర్నరీ హాస్పిటల్ ద్వారా గొర్రెలు మేకలకు నటల మందుతో పాటు అన్ని రకాల మందులు సరఫరా చేయాలని... తక్షణమే గొర్లు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, సంగం జిల్లా కమిటీ సభ్యులు కొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐ మల్లేష్





**చిట్యాల సెప్టెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన చిట్యాల సీఐ మల్లేష్. సీఐ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారత దేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విశ్వ బ్రాహ్మణ విశ్వ కర్మ జయంతి



**ఖానాపూరం సెప్టెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ విశ్వం కర్మ సంఘ సభ్యులు అందరూ కలిసి విశ్వకర్మ జయంతి, అలాగే జెండా ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిపించారు. శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు బండోజు వెంకన్న, మండల అధ్యక్షుడు పబ్బోజు సత్యనారాయణ, కోశాధికారి ఆకారపు రమేష్, మరియు సంఘ సభ్యులు గుగ్గిల నరసింహ చారి పబ్బోజు రమేష్ చారి జిల్లోజు వెంకన్న పబ్బోజు రాజు చారి దివిజోజు ముకుందా చారి పబ్బోజు రాజేంద్రప్రసాద్ చారి బందోజు యాకాంబ్రా చారి తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**దంతాలపల్లి సెప్టెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం రోజు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, జీ పీ ఓ లు శ్రవణ్, సతీష్, నవీన్, సతీష్, శిరీష,ఉదయ్, ప్రసన్న వాణి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.